The International Plastic Bag Free Day is observed on July 3 annually. The day is observed to raise awareness about the grave issues of plastic pollution and the serious threat that it poses to the natural environment ranging from land to marine life. As plastic bags take around 100-500 years to decompose, it creates land pollution as it is dumped in landfills and proves hazardous to the marine animal if it gets washed into oceans. So, it becomes imperative to raise an alarm against the ill effects of single-use plastic bags.

On the occasion International Plastic Bag Free Day the volunteers distributed 3000 cloth bags to the College students and faculty members. They also explained the various items which involves Plastic such as from packaging of items, bottles (shampoo, detergents, cosmetics), polythene bags, coffee cups, cling film, trash bags, food packaging etc.












ABN ఆంధ్రజ్యోతి

# పర్యావరణానికి పెనుముప్పు ప్లాస్టిక్

**ఉంగుటూరు, జూలై 3 :** పర్యావరణానికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ సంచుల (క్యారీబ్యాగ్‌లు)విపరీత వాడకానికి స్వస్తిపలికి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలైన పేపర్, క్లాత్, జనపనార(జూట్)సంచుల వినియోగాన్ని పెంచాలని, తద్వారా భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని తేలప్రోలు ఉషారామా ఇంజ నీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసా ద్ సూచించారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి. శ్రీహరిబాబు నేతృత్వంలో బుధవారం స్థానిక కళాశాలలో రెండువేలమంది విద్యార్థినీ, విద్యార్థులకు క్లాత్‌బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, ఐటీ విభాగాధిపతి వై.వరప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



క్లాత్‌సంచుల పంపిణీని ప్రారంభిస్తున్న అధ్యాపకులు

**ఉయ్యూరు :** అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం పురస్కరించుకుని ఏజీ అండ్ ఎస్ జీఎస్ కళాశాల జంతు, వృక్షశాస్త్రం, ఎకో క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వల్ల అనర్థాలపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం వల్ల కాలుష్యం తగ్గించడానికి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకుండా ప్రజలకు అవగాహన కలిగించడానికి ఉపయోగపడే పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించడం వల్ల సంవత్సరాల పాటు మట్టిలో కలసిపోకుండా ఉంటుందని, తద్వారా కలిగే హానిపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్ విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి

# ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి

**ఉంగుటూరు:** భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించేందుకు ప్లాస్టిక్ వాడకానికి నో చెబుదామని ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. తేలప్రోలులోని ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణం ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిందని, ఫలితంగా పర్యావరణ సమతూల్యత దెబ్బ తింటుందని పేర్కొన్నారు. అనంతరం 2 వేల మంది విద్యార్థులకు క్లాత్ బ్యాగులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీ



**విద్యార్థినులకు క్లాత్ బ్యాగ్‌లు అందజేస్తున్న వరప్రసాద్, శ్రీహరిబాబు**

హరిబాబు, ఐటీ హెచ్ఓడీ వరప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.